Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :9.014(2024); IC VALUE:5.16; ISI VALUE:2.286
UGC Approved (2017), Peer Reviewed and Refereed International Journal
Volume:13, Issue:7(1), July: 2024
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

# కోడూరి కౌసల్యాదేవి కథలు - స్త్రీ జీవిత చిత్రణ

డా. ఎ. సునీత,
అసోసియేట్ ప్రొఫెసర్
ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (అటానమస్),
బేగంపేట.

**ఉపోద్ఘాతం :** కథా రచనలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న రచయిత్రి కోడూరి కౌసల్యాదేవి. వీరు రచించిన కథలు వివిధ కథా సంపుటాలుగా వెలువడినవి. వీటిలో కల్పన అనే శీర్షికతో గల కథా సంపుటి మూడవ ముద్రణ 1979వ సంవత్సరం జనవరి నెలలో ప్రచురింపబడినది. ఈ కథాసంపుటిలో మొత్తం 5 కథలున్నవి. అవి 1. కల్పన 2. శ్రీనివాస కళ్యాణం, 3. ఆశ్రయబంధం, 4. తీయని బాధ 5. పిల్లలూ దేవుడూ చల్లని వారే ఈ ఐదు కథలను ఆధారం చేసుకొని ఈ కథలలో స్త్రీ జీవిత చిత్రణను పరిశీలించడం ఈ వ్యాస ప్రధానోద్దేశ్యం.

ఈ కథా సంపుటిలో మొదటి కథ కల్పన. ఈ కథలోని వస్తువు అభూత కల్పనలకు సంబంధించినది. ఒక వ్యక్తి భావ కల్పనకు లోనై హృదయంలో ఆవిష్కరించుకున్న సుమనోహర దృశ్యమాలకు నిలువు టద్దం ఈ కల్పన కథలోని ఇతివృత్తం. ఈ కథా సంపుటిలో రెండవ కథ శ్రీనివాస కళ్యాణం ఈ కథలో వివాహ వ్యవస్థలో ఉన్న పెళ్ళిచూపుల వ్యవహారంలో అమ్మాయి తరపు వారు ఎదుర్కొనే సమస్యలు కనిపిస్తాయి. ఈ కథలో కళ్యాణికి జరిగే పెళ్ళిచూపుల్లో మగపెళ్ళివారు “అమ్మాయికి వంటంతా వచ్చునాండీ” (పు-28) సంగీతం వచ్చాండీ అమ్మాయికి వంటి యక్ష ప్రశ్నలతో ఇబ్బంది పెట్టడం కళ్యాణికి నచ్చదు. పెళ్ళి కుదరక ముందే మగపెళ్ళి వారికి పెట్టే కానుకలను చూసి కళ్యాణి “ఇంకా ఏమి కుదరందే అంత ఖరీదైన చీరలను పెట్టడమెందుకమ్మా” (పు-35) అంటుంది.

“కుదిరినా కుదరకపోయినా అది ఆచారమమ్మా” అని కూతురికి సమాధానం చెపుతుంది” కమల (పు-35), పెళ్ళి చూపులలో పెళ్ళి కుదరటం కలసి రావటం లేదని పెళ్ళిచూపుల ఏర్పాటు చేయకుండానే కళ్యాణి పెళ్ళిని నిర్ణయిస్తారు తల్లిదండ్రులు. తాను అబ్బాయిని చూసాకే పెళ్ళి చేసుకుంటానని మొరాయించిన కళ్యాణితో ఆమె తల్లి “ తల్లిదండ్రి ఎవర్ని తెస్తే వాళ్ళని కిమ్మనకుండా చేసుకోవాలి కాని ఇదేం పెంకెతనం? నీ బాగోగులు మాకు తెలియవూ? అన్న మాటలు ఆడపిల్లల పెళ్ళి విషయంలో అమ్మాయి ఇష్టాయిష్టాలతో ప్రమేయం లేకుండానే చెలామణి అవుతున్న నియంతృత్వ కుటుంబ ధోరణిని నిరూపిస్తున్నాయి.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :9.014(2024); IC VALUE:5.16; ISI VALUE:2.286
UGC Approved (2017), Peer Reviewed and Refereed International Journal
Volume:13, Issue:7(1), July: 2024
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

ఈ కథాసంపుటిలోని మరో కథ ఆశ్రయ బంధం ఇందులో తమకు ఆశ్రయాన్ని, ఉద్యోగ భద్రత కల్పించిన యజమానులకు నమ్మకంగా పనిచేయక నిర్లక్ష్యధోరణిని అవలంభిస్తే కలిగే పరిణామాలను వివరించారు రచయిత్రి.

అనేక అవరోధాలు అడ్డంకులు దాటి వివాహం చేసుకొని అత్తింటిలోకి అడుగుపెట్టిన అమ్మాయిలకు సుఖమయమైన ప్రశాంతమైన జీవితం అందని మావిగానే మిగిలి పోయిందనటానికి నిదర్శనంగా "తీయని బాధ" కథలో సీత తల్లి, సీత పాత్రలు కనపడతాయి. శీలం మంచిది కాదు అనే అపవాదు భరించలేక సీత తల్లి ఆత్మహుతి చేసుకుంటే. అటువంటి తల్లికి కూతురని అత్తింటివారు పెట్టిన ఆరళ్ళకు బలైంది సీత జీవితం. కుటుంబ హింస వలన స్త్రీల వందేళ్ళ జీవితం ఆదిలోనే ఎలా త్రుంచివేయబడుతుందో సీత ద్వారా ఈ కథలో నిరూపించింది రచయిత్రి.

ఈ కథా సంపుటిలో చివరి కథ పిల్లలూ, దేవుడు చల్లనివారే. ఇందులో కుటుంబ జీవితాన్ని గడుపుతున్న స్త్రీలు తమ కాలక్షేపం కోసమో. యోగక్షేమాలు విచారించుకోవడం కోసమో పొరుగు వారితో చేసే స్నేహాలు వారి భర్తలకు నచ్చక ఆ స్నేహాలను పలుచన చేసే ప్రయత్నాలు చేస్తుంటారు. ఈ కథలో ఒకసారి గోపాలం తన భార్య రాధ ఇంటి పనిని అలక్ష్యం చేస్తుందనే నెపంతో "గంటలకు గంటలు ఆ గోడవతలావిడతో సంభాషణ వేసుకొని కూర్చోకపోతే ఇల్లు ఇంత చిందరవందరగా ఉండదు కదా? మొక్కుబడిగా వండుకోవడం, తినడం ఇంతేనా మనిషివి శుభ్రంగా, అందంగా తయారువాలనీ... ఉండదూ నీకు" (పు-94) అంటూ మందలిస్తాడు.

గోపాలం అన్న ఈ మాటలు భార్యపట్ల భర్తలకుండే స్వార్థాన్ని నిరూపిస్తున్నాయి. భార్య స్థానంలో ఉన్న స్త్రీకి కనీసం పక్కింటి వారితో కూడా స్నేహం ఉండటం భర్త భరించలేడు. పొద్దస్తమానం ఇంటిని, ఒంటిని చక్కదిద్దుకొని భర్త తోడి జీవితంగా ఉంటేనే అతనికి సంతృప్తి కలుగుతుంది. అందుకే స్త్రీల స్నేహాలపై ఒక విధమైన చులకన భావాన్ని ప్రచారం చేయడం సమాజంలో అనాదిగా వస్తున్న ఆచారం. అందుకే గోపాలం ఒకసారి రాధతో "మీ ఆడవాళ్ళ స్నేహాలెంత, నాకు తెలియనివా? చదువూ సంధ్యా, వివేకం, విజ్ఞానం శూన్యం. ఆవిడ నగలనీ ఈవిడ చీరలనీ, మరొకరి భర్తను గురించి చర్చించుకోవడం ఆ తర్వాత అసూయ చెందడం" - (పు-95) అంటూ పక్కింటి సుహాసినితో రాధ చేసే స్నేహాన్ని చులకన చేస్తూ మాట్లాడతాడు. ఈ కథలో కౌసల్యాదేవి భార్యలు చేసే స్నేహాలను భరించలేని పితృస్వామిక సమాజ స్వభావం వంటబట్టిన భర్తల సంకుచిత వైఖరిని గ్రహించే పరిజ్ఞానం లేక స్త్రీలు తమలో తామే ఒకరి పట్ల మరొకరు అకారణ ద్వేషాలు, అసూయలను ఏ విధంగా పెంపొందించుకొని ఒంటరితనాన్ని ఏర్పరచుకొని కుటుంబ బందీలుగా మారుతారో నిరూపించింది.

మొత్తం మీద కల్పన కథాసంపుటిలోని కథలలో స్త్రీ జీవిత చిత్రణను పరిశీలించినట్లయితే స్త్రీల ప్రమేయం లేకుండానే, వారి ఇష్టాయిష్టాలతో నిమిత్తం లేకుండానే, వివాహాలు చేయడం, వివాహానంతరం

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :9.014(2024); IC VALUE:5.16; ISI VALUE:2.286
UGC Approved (2017), Peer Reviewed and Refereed International Journal
Volume:13, Issue:7(1), July: 2024
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

Cover Page

సుఖమయమైన ప్రశాంతమైన జీవితం అందని మ్రావిగానే మిగలడం, కాలక్షేపం కోసం ఇరుగు పొరుగు స్త్రీలతో చేసే స్నేహాలను సహించలేక వారిని ఒంటరి కుటుంబ బందీలుగా ఉంచడానికి ఎలాంటి ప్రయత్నాలు జరుగుతాయో వివరించాయి ఈ కథలు.

**ఆధార గ్రంథాలు :**

1. కథాశిల్పం – వల్లంపాటి వెంకట సుబ్బయ్య
2. కల్పన కథాసంపుటి – కోడూరి కౌసల్యాదేవి